


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

బుధవారం
17-1-2024
పేజీలు 8

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


### ఆదివాసీల సంక్షేమమే

## కేంద్ర ప్రభుత్వం ఆశయం

### భారత ప్రధాని నరేంద్ర మోది

### పి. ఎం. ఎ . వై. తొలివిడత నిధులు విడుదల




**పాడేరు అరకు వ్యాలీ జనవరి 15 మేజర్ న్యూస్** :లబ్దిదారులకు పథకాలు పంపిణీ అనంతరం అతిదుల చేతుల మీదగా ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కులదృవీకరణ పత్రాలు, అటవీ హక్కు పత్రాలు, జన్ ధన్ ఖాతాలు, జనన దృవీకరణ పత్రాలు లబ్దిదారులకు పంపిణీ చేసారుఐటిడిఏ పి ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ మహా అభియాన్ పథకాన్ని ప్రారంభించారని చెప్పారుఐదు రాష్ట్రాల పివిటిజి గిరిజనులతో (మిగతా 2వ పేజీలో)

## గెడ్డ భూమి కబ్జానా..

### గెడ్డ ఆక్రమణపై స్పందించని ప్రభుత్వ యంత్రాంగం

# అయితే.. మాకేంటి..?



### కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న 'రెవెన్యూ, ఇరిగేషన్'!

### - కోట్ల విలువైన భూమి కబ్జా చేస్తే.. స్పందిస్తామంటూ 'నీటి' మాటలే కోటలు..

### - చేతివాటంలో కూరుకోవడంతోనే.. ప్రోత్సహిస్తున్న ఇరు శాఖలు

(మేజర్‌న్యూస్-పరవాడ)

*అక్కడ ఖరీదైన భూమి కబ్జాయత్నం కాదు.. కబ్జాకు గురైంది. ఈ కబ్జా అంశాన్ని 'సూర్య' ఘోషించింది. అయినా.. ఈ భూమిని రక్షించాల్సిన ప్రభుత్వ శాఖలైన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు చీమకుట్టినట్లు లేదట. ఎందుకనే అంశంపై.. ఎవరికైనా అనుమానం రాకమానదు. అనుమానం 77రెండు శాఖల అధికారులు కూడా ఈ కబ్జా అంశంలో భాగస్వామ్యమయ్యారట.*

వివరాలోకి వెళ్తే...

రూ.కోట్ల విలువైన గెడ్డ వాగు భూములు ఆక్రమణకు గురైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ముఖం చాటేశారు. పరవాడ సర్వే నెం: 304లో ఒక రియాల్టర్ రాత్రికి రాత్రి ఆక్రమించి కల్వర్టు, రోడ్డు నిర్మిస్తే అతనిపై క్రిమినల్ కేసులు పెట్టాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తమకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. క్రింది స్థాయి ఉద్యోగులు మాత్రం గెడ్డపై ఆక్రమణ తొలగిస్తామని అంటున్నారు .సాక్షాత్తు జాయింట్ కలెక్టర్ దృష్టికి ఆక్రమణలు విషయం గతంలో వెళ్లడంతో అప్పటికే రియాల్టర్ గడ్డ వాగులో వేసిన (మిగతా 2వ పేజీలో)

## రాజకీయ పార్టీలకు

# టార్గెట్ ఉత్తరాంధ్ర!



### ఏ పార్టీకైనా ఉత్తరాంధ్రానే ఆయువు-ఇక్కడ మేజార్టీ వస్తేనే ప్రభుత్వం ఏర్పాటు

### గత ఎన్నికల్లో రుజువు చేసిందీ ఇదే-ఇక్కడ మేజార్టీ రాకుంటే.. ప్రభుత్వం ఏర్పాటు చేయలేనట్లే

### ఉత్తరాంధ్ర ప్రజలు ఏ పార్టీ పట్ల మొగ్గుచూపుతారో..!

<u>పిఏరావు</u>

(సూర్య బ్యూరో-విశాఖపట్నం)

ఏపీ రాష్ట్రం... పాత రాష్ట్రమైనా.. కొత్త రాష్ట్రమైనే సరే. రాష్ట్రంలో పోటీ చేసే ఏ పార్టీకైనా మేజార్టీ వస్తేనే.. ఆ పార్టీ అధికారంలోకి వస్తోంది. ఈ విషయం ఇప్పటిది కాదండి.. నాలుగు దశాబ్దాల కాలం మాట. అప్పట్లో కోస్తా.. రాయలసీమ.. తెలంగాణ వున్నప్పటికీ.. ఉత్తరాంధ్ర జిల్లాల్లో మేజార్టీ ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీనే అధికారంలోకి వస్తోంది. ఇదే విషయం అప్పటి రాజకీయ నాయకులతో ఆటు ఇప్పటి రాజకీయ నాయకులకు తెలిసిన అంశమే. నాలుగు దశాబ్దాల కాలంలో జరిగిన పది ఎన్నికల్లోనూ ఇదే అంశాన్ని తేటతెల్లం చేస్తోంది. 1983కి ముందు ఎలా(మిగతా 2వ పేజీలో)

### సమయం లేదు మిత్రమా..

## సమాయత్తం కావాల్సిందే!

### ఎన్నికల శంఖారావం ఝూరూ అయ్యింది

### టీడీపీ గెలుపు రాష్ట్రానికి అనివార్యం

### అవకాశం ఇస్తే సమిధనవుతా.. హిమరక ప్రసాద్



పార్వతీపురం జనవరి 16 మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలు సమీపుస్తుం డడంతో అన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపిక మొదలుకొని పార్టీ జయాబుజయాలు వేర్ ఇస్ వేస ంకుంటూ పండగ వేల బిజీబిజీగా ఉన్నాయి. ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మూడు దశల అభ్యర్థుల (మిగతా 2వ పేజీలో)

### పీఎం జన్ మాన్ ద్వారా పీవీటీజీల అభివృద్ధి

కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్



2 లో

### ప్రక్కదారికి మల్లుతున్న మద్యం

చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

నిఘా లోపం తో గ్రామాలలో విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్ట్ సాపులు

2 లో

### పిఎం జన్‌మన్ కింద

## గిరిజన ప్రాంతాల్లో వసతుల కల్పన

అర్హులై మిగిలివున్న ఆదివాసీలకు సంక్షేమ పథకాలు : జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి-కిల్తంపాలెంలో ప్రధానమంత్రితో గిరిజనుల ముఖాముఖిలో పాల్గొన్న కలెక్టర్

2 లో

# గిరిజన ప్రాంతాల్లో వసతుల కల్పన

(మొదటి పేజీ తరువాయి)

**విజయనగరంబ్యూరో/శృంగవరపుకోట, జనవరి 16, మేజర్‌న్యూస్:**
ఆదివాసీ గిరిజన తెగల వారు నివసించే ప్రాంతాల్లో మైదాన ప్రాంతాలతో సమానంగా ప్రజలకు మౌళిక వసతులు కల్పించడం, గిరిజనుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ మహా అభియాన్(పి.ఎం.జన్ మన్) కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు. ఆదివాసీ గిరిజనుల అవసరాలు గుర్తించి వాటిని పూర్తిస్థాయిలో నెరవేర్చేలా యీ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సంయుక్తంగా కృషిచేస్తాయన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో ఆదివాసీ గిరిజనులు నివసించే 42 గ్రామాల్లో పన్నెండు ప్రభుత్వ శాఖల ద్వారా వారి అవసరాలు గుర్తించే ప్రక్రియ చేపట్టామన్నారు. పి.ఎం.జన్‌మన్ పథకం కింద ప్రయోజనం పొందుతున్న ఆదివాసీ గిరిజనులతో భారతప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి సోమవారం ఆన్‌లైన్‌లో వీడియా కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా మాట్లాడారు. దేశంలోని 188 జిల్లాలకు చెందిన జిల్లా కలెక్టర్‌లు, అధికారులు, ఆదివాసీ గిరిజనులు ఈ ముఖాముఖిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయనగరం జిల్లాకు సంబంధించి గంట్యాడ మండలం కిల్తంపాలెం పంచాయతీ శివారు గ్రామం డెప్పూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ గ్రామ గిరిజనులతో కలసి జిల్లా కలెక్టర్ తదితరులు ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడితో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలైన పి.ఎం.కిసాన్, పి.ఎం.జె.ఏ.వై. వంటి పథకాల కింద అర్హులైన వారు ఎవరైనా మిగిలి వుంటే వారిని గుర్తించి పథకాలు వర్తింపచేయడం, ఆధార్ నమోదు కాని వారిని గుర్తించి ప్రత్యేక ఆధార్ క్యాంపుల ద్వారా ఆధార్ చేయించడం వంటి కార్య క్రమాలు చేపడతామన్నారు. అదేవిధంగా ఆదివాసీలు వంద జనాభాకు పైబడి వున్న గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఇప్పటికే 124 మంది ఆదివాసీలకు ఒక్కొక్కరికీ రూ.2.39 లక్షల వ్యయంతో పక్కా ఇళ్లు మంజూరు చేశామన్నారు. ఆదివాసీలకు ఇళ్లనిర్మాణం కోసం అడ్వాన్సుగా రూ.70 వేలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎస్.కోట మండలం చిట్టెంపాడు గ్రామానికి రోడ్డు లేకపోవడంతో అక్కడి గర్భిణీలను ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి వెంటనే రూ.10 కోట్లతో ఆ గ్రామానికి రోడ్డు మంజూరు చేశామన్నారు. వన్‌ధన్ కింద ఆదివాసీ మహిళలతో స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటుచేసి వారు సేకరించిన అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం ద్వారా తగిన మద్ధతు ధర కల్పిం చేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు గిరిజనులకు పి.ఎం.జె.ఏ.వై. హెల్త్ కార్డులను కలెక్టర్ అందజేశారు. పలువురు గిరిజన కళాకారులు థింసా నృత్యాన్ని ప్రదర్శించారు.కేంద్ర ప్రభుత్వ ట్రైఫెడ్ డిప్యూటీ మేనేజర్ సుమన సాహా, గిరిజన సంక్షేమ అధికారి టి.చంద్రశేఖర్ రావు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు డైరక్టర్ బి.శాంతకుమారి, డి.ఎం.హెచ్.ఓ. డా.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి ప్రసంగాన్ని డిజిటల్ స్క్రీన్‌ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయగా గిరిజనులతో పాటు జిల్లా కలెక్టర్, ట్రైఫెడ్ అధికారి సుమన సాహా, జిల్లా అధికారులు వీక్షించారు.

# గెడ్డ ఆక్రమణపై స్పందించని అధికారులు

(మొదటి పేజీ తరువాయి)

కల్వర్టు కోసం పైపులు రోడ్డు నిర్మాణానికి తయారుచేసిన ప్రదేశాన్ని ధ్వంసం చేసి గెడ్డబాగును యధాతధస్థితికి తీసుకురావాల్సిం దిగా సూచించారు. రియాల్టర్ అతితెలివి తో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు కల్వర్టు, రోడ్డు నిర్మాణం కు దరఖాస్తు చేయడంతో ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్లను ఆదేశించారు. అయితే రియల్టర్ వాటిని పట్టించుకోకుండా.. గత శనివారం రాత్రికి రాత్రి రోడ్డు నిర్మాణం చేపట్టి ఆదివారం ఉదయానికి పనులు పూర్తి చేశాడు. గెడ్డ వాగులు ప్రభుత్వ భూముల్లో చిన్నపాటి అక్రమం జరిగితే స్పందించే ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సుమారు రూ.కోటి విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ గురైతే కనీస స్పందన లేకపోవడంపై పలువురు అధికారుల తీరుపై మండిప డుతు న్నారు. అక్రమంగా గెడ్డ వాగుపై కల్వర్ రోడ్డు నిర్మాణం చేసిన రియల్టర్‌పై ల్యాండ్ గ్రాబింగ్ చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి రియాల్టర్ కు సహకరించిన పంచాయితీ, రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ల సిబ్బందిపై అన కాపల్లి జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. గెడ్డ వాగులో అక్రమ నిర్మాణానికి సహకరించిన అందరిపై కఠిన చర్యలు చేపట్టి భవిష్యత్తులో గెడ్డ వాగులు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని ఇప్పటికే పలువురు జిల్లా కలెక్టర్‌కి, జాయింట్ కలెక్టర్‌కి పలు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు.ఆయనప్పటికీని మండలంలో కొందరు సిబ్బంది తీరుతో జిల్లా ఉన్నతాధికారుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి.

# ఆదివాసీల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వం ఆశయం

(మొదటి పేజీ తరువాయి)

ముచ్చటించారని చెప్పారు కొత్తబల్లు గుడ గ్రామంలో విజయ వంతంగా నిర్వహించామని సంతృప్తి వ్యక్తం చేసారు.పి.యం .జన్ మన్ ద్వారా 11 ప్రభుత్వ శాఖ ల అధ్వర్యంలో పక్కా ఇళ్లు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, అటవీ హక్కుపత్రాలు, ఇంటింటికి తాగునీటి పథకాలు ఒదంచడం జరుగుతోందన్నారు.భారత దేశంలో ఐదు రాష్ట్రాలలో అల్లూరి సీతా రామరాజు జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రధాన మంత్రికి, ముఖ్య మంత్రి, ఉప ముఖ్య మంత్రులకు గిరిజన వ్యవహారాల శాఖ అధికాలకు ధన్య వాదాలు తెలియ జేసారుజిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె. సుభద్ర మాట్లాడుతూ పోడు వ్యవసాయం చేసి జీవనం సాగిస్తున్న ఆదివాసీ బిడ్డలకు ఉన్నత స్థాయి కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తన్నాయన్నారుఅడవులపై ఆధార పడి జీవిస్తున్న గిరిజనులకు ప్రంపంచ స్థాయి గుర్తింపు తీసుకుని రావడానికి, అన్ని రకాల అభివృద్ధి చేయడానికి ప్రభుత్వాలు ముందుండి నడిపిస్తన్నాయని అన్నారుపాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన జాతుల్లో అత్యంత వెనుకబడిన ఆదిమ జాతి గిరిజనుల్లో దేశంలో 18 రాష్ట్రాలో 75 తెగలను గుర్తించి సామాజిక, ఆర్ధిక సాధికారత సాధించడానికి పి. ఎం. అనేక పథకాలు అమలు చేస్తున్నారు. ఆదివాసీలకు అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు

.ఆదిమ జాతి గిరిజనులను కాపాడు కోవడానికి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. 6,600 మంది ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంల లబ్ధిదారులకు మొదటి విడత రూ.70 వేలు జమ చేయడం జరిగిందని చెప్పారులబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఇన్చార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, కేంద్ర గిరిజన వ్యవహారాల జాయింట్ సెక్రటరీ మనోజ్ కుమార్ సింగ్, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకరరావు, ఎం. వేంకటేశ్వరరావు, టిసి ఆర్ అండ్ టి. ఎం ఇడి జి.చిన బాబు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, ఇ ఇ ఎ. వేణుగోపాల్, ఎటిడబ్ల్యూఓ ఎల్. రజని, మ్యూజియం మేనేజర్ మురళి, ఎల్ డి.ం. రవితేజ, ఆదివాసీ మహిళలు బురిడి ఆశాలత, బురిడి రాధ, వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ ఉత్తరాంధ్ర!

(మొదటి పేజీ తరువాయి)

వున్నా.. ఆ తరువాత టీడీపీకి కంచుకోట మారిపోయింది. అయితే.. 1989లో మాత్రం ఆ కంచుకోట బీటలు వారింది. ఆ తరువాత 1994, 99 ఎన్నికల్లో టీడీపికే అత్యధిక సీట్లు కట్టబెట్టారు. 2004, 2009 ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక సీట్లను కైవసం చేసుకొంది. 2014 జరిగిన ఎన్నికల్లో టీడీపీ అత్యధిక సీట్లను కైవసం చేసుకోగా... 2019 ఎన్నికల్లో మాత్రం వైసీపీ క్లీన్ స్వీప్ చేసినట్లయింది. ఎందుకంటే ... 1985 ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనం ఏ విధంగా వుందో.. 2019 ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ ప్రభంజనం అదే విధంగా వుందన్నది అందరికీ తెలిసిన విషయమే. అయితే.. 2024 ఎన్నికలు మాత్రం వైసీపీకి, టీడీపీకి ప్రతిష్టాత్మకంగా మారిపోయాయి. 2019 ఎన్నికల్లో వచ్చిన మేజార్టీ ప్రకారంగా చూసుకుంటే అత్యధిక సీట్లు వైఎస్సార్‌సీపీకి రావాల్సిందే. అయితే.. ప్రస్తుత రాజకీయ పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటే.. వైఎస్సార్‌సీసీకి సీను లేదని పలువురు చెబుతున్నప్పటికీ... ఈ ఐదేళ్ళ కాలంలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే ఆ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేస్తుందనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇదే వాదన ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తున్నప్పటికీ.. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో మాత్రం పట్టణ వాసుల కంటే గ్రామీణ ప్రాంత వాసులు వైఎస్సార్‌సీపీతో మమేకమవుతున్నట్టు ప్రచారం జరుగుతున్నట్టు సర్వేలు తెలిస్తున్నాయి. ఏ సర్వే నివేదిక చూసినా... వైఎస్సార్‌సీపీ పథకాలకు ప్రజలు కాస్త ఆకర్షితులయ్యారనే సమాచారమే వినిపిస్తున్నారు. అయితే.. ఈ సంక్షేమ పథకాల మాటేలా వున్నా... ఉత్తరాంధ్ర ప్రజల నాడి ఎలా వుందనేది తెలుసుకోవాల్సిన అవసరం ఇక్కడున్న రాజకీయ నాయకులకు వుందన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అయితే.. భవిష్యత్‌లో ఏమి జరుగుతుందనేది వేచిచూడాల్సిందే.

## పీఎం జన్ మాన్ ద్వారా

# పీవీటీజీల అభివృద్ధి

పార్వతీపురం/సీతంపేట, జనవరి 15 : పీవీటీజీ గిరిజనుల అభివృద్ధి(పీవీటీజీ)కి కేంద్ర ప్రభుత్వం పిఎం జన్ మాన్– ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమం చేపడుతుందని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ అన్నారు. పిఎం జన్ మాన్ కార్యక్రమం ద్వారా పీవీటీజీలు సుస్థిర అభివృద్ధి సాధిస్తారని అన్నారు. సోమవారం పీవీటీజీ గిరిజనులతో ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్ (వర్చువల్ విధానం) ద్వారా సంభాషించే కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎలలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి సీతంపేటలో ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ పీఎం జన్ మాన్ కార్యక్రమం ద్వారా ప్రతి పీవీటీజీ గిరిజన లబ్దిదారునికి పక్కా ఇల్లు, గ్రామానికి త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, ఉపాధి, పోషణ, అంగన్వాడీ భవనాలు తదితర సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల ద్వారా ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సదుపాయాలను పీవీటీజీ గిరిజనులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పీవీటీజీ గిరిజనులనుద్దేశించి మాట్లాడుతూ పీఎం జన్ మాన్ ద్వారా దేశంలోని ప్రతీ గిరిజన గ్రామానికి పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ప్రతీ లబ్దిదారుడికి పక్కా ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.గిరిజన నేత బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన వివిధ పథకాలను గిరిజనులకు పంపిణీ చేశారు. అంతకుముందు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ను ఐటిడిఎలోని ఆదివాసీ విగ్రహం నుంచి సభా ప్రాంగణం వరకు సవర ఆదివాసీ నృత్యాలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు.కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ కు గిరిజన సంస్కృతిని తెలిపే సవర ఆర్ట్స్ చిత్రపటాన్ని పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల జాయింట్ కలెక్టర్ లు బహుకరించారు.ఎన్ ఎస్ టి ఎఫ్ డి సి (%చీూఖీణజ%) చీఫ్ మేనేజర్ బిస్మిత దాస్ కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు అమలు చేస్తున్న పథకాలు గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల జాయింట్ కలెక్టర్లు ఎం. నవీన్, ఆర్. గోవిందరావు, పాలకొండ ఆర్డీవో ఎం.లావణ్య, శ్రీకాకుళం డీఎం హెచ్ వో మీనాక్షి, ఏపీవో రోసిరెడ్డి, డీఎం జీసీసీ సంధ్యారాణి, పీహెచ్ వో గణేష్, పీఎవో హరికృష్ణ, తహసీల్దార్ నర్సింహులు, ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రకాష్ సీతంపేటలో హాజరు కాగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా బి జగన్నాథ రావు, ఐటిడిఎ ఎపిఓ ఏ మురళీధర్, ఏపిడి వై సత్యం నాయుడు, జీసిసి డిఎం వి మహేంద్ర కుమార్ అన్ని శాఖల అధికారులు, ఐటిడిఎ అధికారులు, సిబ్బంది, పీవీటీజీ గిరిజన తదితరులు పాల్గొన్నారు.

# ప్రక్కదారికి మల్లుతున్న మద్యం

లక్కవరపుకోట జనవరి 16 మేజర్‌న్యూస్:ప్రభుత్వ హయం లో మండ లంలో నడప బడుతున్న మద్యం షాప్స్ పై అధ్నికారులు సరిగ్గా ద్రుష్టి పెట్టక పోవడం తో కొన్ని షాప్స్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా మద్యం విక్రయాలు చేస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు అధికారుల నిఘా లో పం కారణంగా గ్రామాలలో బెల్ట్ షాప్స్ నిర్వహించే వారి సంఖ్య పెరిగి పోతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇంకొన్ని నెలల్లో ఎన్నికలు సమీపించడంతో ఓటర్లకు , పార్టీ ప్రచార కార్యకర్తలకు మద్యాన్ని పంచేం దుకు ఇప్పటి నుండే సన్నాహాలు జరుగుతున్నాయిఅనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి అధికార పార్టీకి చెందిన వారిని మద్యం దుకాణాలలో సిబ్బందిగా నియమించుకున్న సంగతి విధితమే. మద్యం దుకాణాల ఉద్యోగ నియమకాలలో టిడిపికి చెందిన సిబ్బంది కూడా ఉండేవారు. అయితే అప్పట్లో వారిలో కొంతమందిని తొలగించేశారు. (టిడిపికి చెందిన వ్యక్తి అని చందులూరు మద్యం దుకాణంలో సేల్ మాన్ గా పనిచేస్తున్న తరిణి అనంతను అప్పట్లో తొలగించారు). ప్రస్తుతం ఉన్న సేల్ మాన్ ల ద్వారా ఇప్పటినుండి అధిక సంఖ్యలో మద్యం క్వాటర్ సీసాలను నిల్వ చేస్తున్నట్లు విశ్వసియమైన సమాచారం. మండలంలోని ఎల్ కోట, సోంపురంజంక్షన్, సంతపేటజంక్షన్, ఒక్కో షాపు చొప్పున మొత్తం ఏడు మద్యం దుకాణాలున్నాయి. వాటిలో కొట్యాడ దుకాణం నుండి అధికంగా మద్యం దారి మల్లుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా బెల్ట్ దుకాణదారుల వద్ద క్వాటర్ సీసాపై ఉన్న ధర కంటే రూ 10 నుండి రూ 20 వరకు అధికంగా వసూలు చేసి అమ్మేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి మూడు క్వార్టర్ల సీసాలు మాత్రమే ఇవ్వవలసినప్పటికీ అధిక మొత్తంలో అమ్మేస్తున్నారు. విషయాన్ని అడిగిన వారి పట్ల సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలలో సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం కొసమెరుపు. ఈ విషయంపై ఆ శాఖ సబ్ ఇన్స్పెక్టర్ కె వీరవెంకటసత్యనారాయణ వద్ద చరవాణిలో విలేకరులు ప్రస్తావించగా తను వేరే ప్రాంతంలో విధుల్లో ఉన్నందువలన ఏమి చెప్పలేమన్నారు.

# సమయం లేదు మిత్రమా.. సమాయత్తం కావాల్సిందే!

(మొదటి పేజీ తరువాయి)

జలిస్టులను ప్రకటించి ఎన్నికలకు సిద్ధమవుతుండగా తెలుగుదేశం జనసేన పార్టీలు సమన్వయంతో ముందుకు పోయి నియోజకవర్గాల క్షేత్రస్థాయిలోని అభ్యర్థుల బలాబలాలు పార్టీల గెలుపు వాటములు తదితర ప్రాథమిక అంశాలపై పూర్తిస్థాయి నివేదికలు తెప్పించుకొని తుది దశకు ఎంపిక చేసే విధంగా సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నెలాఖరులోగా గాని ఫిబ్రవరి మొదటి వారంలో తెలుగుదేశం పార్టీ మొదటి విడత జాబితా అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు పార్టీ అంతర్గత విశ్లేషకులు నుండి వస్తున్న సమాచారం. ఈ పరిస్థితుల నేపథ్యంలో నియోజకవర్గాల నుండి ఆశావాహులు టికెట్ తమకే అంటూ తమకే అని కొన్నిచోట్ల మరికొన్నిచోట్ల తెలుగుదేశం జనసేన పార్టీల అవగాహన మేరకు తమ పార్టీ అభ్యర్థికి టికెట్ కేటాయిస్తారు అంటే లేదు మా పార్టీ అభ్యర్థికే ఈసారి టికెట్ ఇస్తారన్న అంచనాలతో తలమునకులై ఉన్నారు. అందులో భాగంగా పార్వతిపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం పరిధిలోని తెలుగుదేశం పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య అధికంగానే ఉందని చెప్పవచ్చు. నియోజకవర్గ ఇన్చార్జిగా జై కృష్ణుండగా అంతే దీటుగా తమకు టికెట్ వస్తాదని అపార నమ్మకంతో ఆశిస్తూ ఉన్న వారి సంఖ్య కూడా తక్కువగా లేదు అందులో భాగంగానే టికెట్ ఆశిస్తున్న హిమరక ప్రసాదరావు అలియాస్ గ్రానైట్ ప్రసాద్ కూడా తనకు పార్టీలో ఉన్న పరిచయాలు పెద్దల ఆశీస్సులతో టిక్కెట్ వస్తుందన్న అపార నమ్మకాన్ని కలిగి ఉన్నారు. మంగళవారం నాయకులు ప్రసాద్ తో మేజర్ న్యూస్ పార్టీ స్థితిగతులు పార్టీ పట్ల తనకున్న అవగాహన ప్రజల పట్ల ఉన్న సేవా దృక్పథం ఇంతవరకు నియోజకవర్గ పరిధిలో తాను చేసిన వివిధ రకాల కార్యక్రమాలు సేవలపై పలకరించగా ఆసక్తికర విషయాలను తన మనసులో మాటను బయటపెట్టారు. పిచ్చపాటిగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను బట్టి రాబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీల కూటమికి అధికారం ప్రజలు కట్టబెడతారన్న పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆ పార్టీ నుండి టికెట్ వస్తే ఎవరు మాత్రం కాదంటారని ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. పార్టీ కార్యకర్తగా నాయకునిగా నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలతో పాటు పాలకొండ మేజర్ పంచాయతీ పరిధిలో తనకున్న పరిచయాలు కుటుంబ బాంధవ్యాలు బంధుత్వాలతో కార్యక్రమాలను తనకు తోచిన రీతిన అధిష్టానం పిలుపుమేరకు వివిధ పద్ధతుల్లో చేసుకుంటూ ముందుకు పోయానే తప్ప స్వార్థం గానీ ఇతరత్రా రాజకీయ కారణాలు గాని ఏమీ లేవని అన్నారు. ముఖ్యంగా పాలకొండ నియోజకవర్గం ఆవిర్భావం తర్వాత తెలుగుదేశం పార్టీ ఇప్పటివరకు విజయాన్ని కైవసం చేసుకోలేదని దానికోసం కారణాలు వెతక్కుండా వ్యక్తులను నిందించకుండా తన పని తాను చేసుకుంటూ ముందుకు పోతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పార్టీ అధినేత చంద్రబాబు పిలుపుమేరకు అవిశ్రాంత కార్యక్రమాలను చేపట్టుకుంటూ ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఆశపడకుండా తన పనులను తాను చేసుకుంటూ ముందుకు వెళుతున్నాను అని తెలిపారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు స్పష్టమైన తేడా ఉందని ఈసారి టిడిపి అధికారంలోకి రావడంతోనే రాష్ట్ర అభివృద్ధి పార్టీ నుండి అవకాశం కల్పిస్తే... తెలుగుదేశం పార్టీ నుండి తనకు పోటీ చేసే అవకాశం కల్పిస్తే పార్టీ పెద్దలు నియోజకవర్గ నాయకుల సహాయ సహకారాలను అన్ని వర్గాల ప్రజలను సమన్వయం పరుచుకుంటూ పార్టీ అదేసాలను శిరసా వహిస్తూ ముందుకు పోయి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడతానని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో మారుమూల గిరిజన ప్రాంతాలకు అందాల్సిన మౌలిక సదుపాయాలు కనీస అవసరాలు ఆమడ దూరంలోనే ఉన్నాయని విద్యా వైద్యం రోడ్ల సదుపాయం అందరిని ద్రాక్ష మాధురి అంతంతమాత్రంగానే నోచుకున్నాయని ఆయా రంగాల్లో పూర్తిస్థాయిలో కార్యక్రమాలు జరిగేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు నెలకొని ఉన్నాయని త్రాగునీరు , సాగునీరు సమస్యలు పరిష్కరించాల్సి ఉందని ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఉత్పత్తి అవుతున్న అటవీ పలసయాలకు మార్కెట్ ధరలు లేక గిరిజన రైతాంగం ఆర్థికంగా నష్టపోతున్నారని ఆ కోణంలో ఆలోచించాల్సిన పని ఉందన్నారు. ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ గిరిజన యువత బతుకు తెరువు కోసం వలస బాట పట్టాల్సిన పరిస్థితి ఉందని అసలే అమాయక గిరిజనులు ఆపై వలసలు పోవాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలా కాకుండా వారికి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోనే గిరిజన ఉత్పత్తుల అనుబంధ చిన్న మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్ప గలిగితే తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని ఆ దిశగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దలు దృష్టిలో విషయాలను పెట్టి పరిష్కార మార్గాలను అన్వేషిస్తామన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో అటవీ హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలై వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన లందరికీ సంబంధిత పోడు భూములపై హక్కు పత్రాలు అందాల్సి ఉందని పూర్తిస్థాయిలో నెరవేరలేదని ఇంకా వాటిపై దృష్టి సారించాల్సిన పని ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్పత్రుల అభివృద్ధి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాల చేపడుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఫలప్రదం కావడం లేదని ఇప్పటికీ మారుమూల గిరిజన ప్రాంతాలలో అనారోగ్య సమస్యలు తలెత్తితే డోలీ పట్టుకొని మైదాన ప్రాంతాలకు రావాల్సిన దురదృష్టకర పరిస్థితి ఉందని ఈ పరిస్థితుల్లో మార్గమధ్యంలో మృతి బాట పడుతున్న కేసులు లేకపోలేదని అలాకాకుండా అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో కల్పించగలిగితే విద్య వైద్యము సంస్కృతి వాటంతవే అభివృద్ధి చెందుతాయి అన్న ఆలోచన తనకు ఉందన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతూ...

ప్రస్తుతం రాష్ట్రంలో నిరంకుశ రాక్షస పాలన సాగుతుందని సీఎం జగన్మోహన్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలు భాగంగా విపక్ష నేతలపై అక్రమ కేసులను బనాయించి జైలు పాలు చేస్తున్నారని దీనిపై ప్రజల్లో పూర్తిస్థాయిలో చైతన్యం వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ అరాచక పాలనను చర్మం పాడేందుకు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.చివరికి తమ అధినేత చంద్రబాబుపై కూడా అక్రమ కేసులు బనాయించి 53 రోజులపాటు జైలు పాలు చేసి సైకో జగన్ గా కీర్తి సంపాదించారని నిజం నిలకడగా తేలి చంద్రబాబు బయటపడ్డారని అన్నారు. జరుగుతున్న రాజకీయ పరిణామాలను కక్ష సాధింపు చర్యలను ప్రజలంతా గమనిస్తున్నారని ఎన్నికలవేళ ఓటు అనే వజ్రాయుధంతో అధికార వైఎస్ఆర్సిపి కి బుద్ధి చెప్పడం ఖాయమని జోష్యం చెప్పారు.

**తెలుగుదేశం పార్టీ దిశా నిర్దేశంపై మాట్లాడుతూ..**

అనగారిన అల్పాదయ వర్గాలకు కూడు గూడు గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీ అన్న ఎన్టీఆర్ నేతృత్వంలో పురుడు పోసుకుందని పార్టీ ఆవిర్భావంతోనే రాష్ట్రంలో అన్ని వర్గాల్లో రాజకీయ చైతన్యం పెరిగిందని ఎస్సీ ఎస్టీ బీసీలకు పెద్దపీట వేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం పార్టీలు రాజకీయ అవసరాల కోసంతెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కార్యక్రమంతో రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని కట్టబెడితే రాష్ట్ర ప్రజలకు తాము చేయబోయే కార్యక్రమాలను నిర్దేశించారని అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ఏడాదికి సరాసరణ లక్ష రూపాయలు పైబడి ఆర్థిక మేలు వివిధ రూపాలలో జరుగుతుందని అన్నారు నిరుద్యోగ్య. నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలన్న, రైతాంగానికి మరింత మేలు జరగాలన్న, మహిళా లోకానికి ఆర్థికపరపుష్టి కలగాలన్న, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలన్న, ఉద్యోగుల సమంజసమైన సమస్యలు పరిష్కారం కావాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ క్రమంలో పార్టీ ఆదేశిస్తే సమిధుల పనిచేసి విజయ తీరాలకు చేర్చడానికి ఎంతవరకైనా వెనుకాడేది లేదని ముగింపుని ఇచ్చారు.. మరి ప్రసాద్ ఆశయం పార్టీ విజయకేతనం ఏ మేరకు కొనసాగుతుందో వేచి చూడాల్సిందే.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




**మెలియాపుట్టి జనవరి 16 మేజర్‌న్యూస్:**మండల పరిధిలోని మెలియాపుట్టి మండల పరిషత్ ఉన్నత పాఠశాల 2008-2009 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2008-2009 విద్యా సంవత్సరంలో టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమ తమ వుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని, అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. 15 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ తోటి విద్యార్థులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గంగాడ ప్రదీప్ కుమార్, బందారు హరిప్రసాద్, పుంద్రు చంద్రశేఖర్, గాలి ప్రియాంక, మరియు తోటి విద్యార్థులు పాల్గొన్నారు

# మరుపెంటలో వికసిత భారత్ సంకల్పయాత్ర

## కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీరామారావు



**గరుగుబిల్లి, జనవరి16, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్య క్రమ మును ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు గ్రామపంచాయతీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరుగు తుందన్నారు.వికసితభారత్ సంకల్పయాత్రలో భాగంగా వివిధ విభాగాల నుండి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమా లు నిర్వహించారు.ప్రధానమం త్రి ఉజ్వల్ యోజనక్రింద వంట గ్యాస్ కనెక్షన్లు నమోదు,వికసి త భారత్ సంకల్ప యాత్రలో భాగంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈసంద ర్భంగా స్థానికంగా ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాల్లో గెలు పొందిన మహిళలకు, విద్యార్థు లకు,క్రీడాకారులకు, కళాకారు లకు,గ్రామ సభలలో భాగంగా సత్కరించారు.వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథ కాలకు సంబంధించిన అంశా లపై అవగాహన కార్యక్రమాల ను సంచార వాహనాలద్వారా ప్రదర్శించడం, కళాబృందాలు వాటిని వివరించడం ప్రజలను ఆకట్టు కుంటుంది.వికసిత భారత్ సంకల్పయాత్ర కార్య క్రమమును మండల అధికా రులు ఆయాశాఖల అధికారుల సమన్వయంచేస్తూ కార్యక్రమం పక్కాగా నిర్వహించేందుకు తగుచర్యలు చేపడుతున్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచా యతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు,సచివాలయ సిబ్బంది గంట జనార్ధనరావు, రెడ్డి కుంతి,తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా రంగవల్లులత తీర్చిదిద్దిన వీధులు

## పూల అలంకరణతో కొలువు తీరిన గొబ్బెమ్మలు ఘనంగా సంక్రాంతి పండుగ



**గరుగుబిల్లి,జనవరి16,మేజర్‌న్యూస్:** రంగవల్లులతో తీర్చిదిద్ది నవీ ధులు.పూలఅలంకరణ తో కొలువుతీరిన గొబ్బెమ్మలు, ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లుతూ హరిదాసుల కీర్తనలు విన్యాసాలు పిండివం టల ఘుమఘుమలు నూతన వస్త్రాలను ధరించిన పిల్లల కేరింతలుతో సంక్రాంతి పండు గను ఘనంగా నిర్వహించారు. పండగ నెల ప్రారంభమైనప్పటి నుండి ప్రతి ఇంటి ముందు ఉదయాన్నే ఆవు పేడతో కల్లాపు జల్లి అందమైన ముగ్గులువేసి వాటి మధ్యన గొబ్బెమ్మను పెట్టి పూజిస్తారు.తెలుగు సాంప్రదా యం ప్రకారం గొబ్బెమ్మలను గోదాదేవి,లక్ష్మీదేవి,గౌరీమాత, గా భావిస్తారు.గోవుపేడతో చేసిన గొబ్బెమ్మలను ముగ్గులు మధ్యలో ఉంచి పూలు పసుపు కుంకుమ సమర్పించి పూజిస్తా రు.అదేవి ధముగా మకర సంక్రాంతి రోజున పెద్దల పండు గగా పిలుస్తారు.ఈమకర సంక్రాంతి రోజున పితృదేవత లకు కొత్తదుస్తులు చూపించి తర్పణాలు వదులుతారు. పంచభక్ష పరమాన్నాలతో కూడి నైవేద్యం సమర్పించి పెద్దల ఆశీర్వాచనం పొందుతా రు.కనుమపండుగ రోజున పశువుల పండుగగా పిలుస్తా రు. వ్యవసాయ పనుల్లో రైతు లకు అండగా నిలిచే పశు వులను సమీపంలోని చెరు వులు దగ్గరకు తీసుకువెళ్లి శుభ్రంగా కడిగి పశువులను ప్రత్యేకంగా పూజిస్తారు.అదే విధంగా కనుమ పండుగను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా అప్పలమ్మ పేరంటాలు తీర్థం



**దేవరాపల్లి, జనవరి 16 మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని అప్పలమ్మ పేరంటాలమ్మ తల్లి తీర్థ మహోత్సవ సందర్భంగా సోమవారం సాయంత్రం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పిం చేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ సిపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, పరవాడ రవి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకి పండగ అంగన్వాడీకి పస్తులు



**దేవరాపల్లి, జనవరి 16,మేజర్‌న్యూస్ :** జగనన్నకి సంక్రాంతి పండుగ.. అంగన్వాడీలు ఆకలితో పస్తులు అన్న నినాదంతో కనుమ రోజు కూడా అంగన్వాడీ కార్యకర్తలు ఆకులతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు.తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన సమ్మె నేటితో 36వ రోజుకు చేరుకుంది. అయినా ప్రభుత్వంలో చలనం లేదని అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 36వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

### అదిరేది లేదు బెదిరేదిలేదని తేల్చి చెప్పిన అంగన్వాడీలు



**గరుగుబిల్లి,జనవరి16,మేజర్‌న్యూస్:** అదిరేదిలేదు,బెదిరేది లేదని అంగన్వాడీలుపునరుద్ఘా టణ... సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 36వ రోజుకు చేరుకుంది.ఈసంద ర్భంగా అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్లు యూని యన్ నాయకురాలు చింతాడ గౌరమ్మ మాట్లాడుతూ పట్టు సడలని అంగన్వాడీల పోరా టం పాలకుల మొండి వైఖరికి తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు.సమస్యలు పరిష్కరించకపోగా ప్రభుత్వం నిర్బంధానికి పాల్పడడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని అంగన్వాడీలపై దుష్ప్రచారాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేనియెడల పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.సమస్యలు పరిష్కరించే%శీ%తవరకు సమ్మె విరమించే ప్రసక్తి లేదని పేర్కొ న్నారు.ఈకార్యక్రమంలో అంగ న్వాడి యూనియన్ మండల నాయకులు,అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు పాల్గొన్నారు.

## శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా పీఠంలో మకరజ్యోతి దర్శనం



**పద్మనాభం,జనవరి16,మేజర్ న్యూస్ :** మండలంలో మద్దిగ్రాంమలో ఉన్న శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప సేవా పీఠంలో సోమవారం పీఠం ప్రతినిధులు అయ్యప్ప స్వామి మకరజ్యోతి దర్శనం కల్పించారు. ముందుగా పీఠంలో అయ్యప్పస్వామికి అర్చకులు సామవేదం బదిరకావాసు మంత్రాల మధ్య పీఠం అధ్యక్షుడు, ఎంపీపీ కె.రాంబాబు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి భక్తులు విశేష పూజలు చేసారు. అనంతరం పీఠం పైబాగంన అయ్యప్పస్వామి మకర జ్యోతి దర్శనం కల్పించారు. ఈ జ్యోతిని గ్రామ ప్రజలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, పాల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు కనకల ప్రకాష, నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

### విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరంబ్యూరో జనవరి 16,మేజర్‌న్యూస్:** భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహనీయుడిని, యావత్ భారత జాతికి ఆద ర్శ ప్రాయుడని, జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీని వాసరావు కొనియాడారు. విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతివనాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సుమారు 18.81 ఎకరాల స్థలంలో రూ.400 కోట్ల ఖర్చుతో, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం, కాంస్య విగ్రహ ఆవిష్కరణ ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం ఎత్తు 125 అడుగులు కాగా, పాదపీఠం ఎత్తు 85 అడుగులు అని, దీంతో మొత్తం విగ్రహం ఎత్తు 210 అడుగులు ఉంటుందన్నారుప్రపంచంలో ఇదే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం అని, దేశంలోని అతిపెద్ద విగ్రహాలలో మూడోది అని తెలిపారు. స్మృతివనంలోని అంబేద్కర్ ఎక్స్పీరియన్స్ సెంటర్, సుమారు 3 వేలమంది కూర్చోవడానికి వీలుగా మల్టీ కన్వెన్షన్ సెంటర్, లైబ్రరీ, మినీ థియేటర్, ఫుడ్ కోర్టు, చిన్నారులకు ప్లే ఏరియా, గార్డెన్లు, మ్యూజిక్ ఫౌంటెయిన్, వాటర్ ఫౌంటెయిన్లు కూడా సీఎం జగన్ ప్రారంభిస్తారని వివరించారు. స్మృతివనం ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోనే అద్భుతమైన కళాఖండంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, స్మృతివనాన్ని తీర్చిదిద్దారని, విజయవాడకే ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనీ అన్నారు. ఈ అపూర్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది హాజరవుతున్నారని తెలిపారు. అంబేద్కర్ అంటే అందరి వాడని, ఆయన అందించిన రాజ్యాంగం వల్లే ప్రజలు స్వేచ్ఛ, సమానత్వాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే అంబేద్కర్ కి విశిష్ట స్థానం ఉందన్నారు. సామాజిక సాధికారత, సమతుల్యతను సాధించడం ద్వారా, అంబేద్కర్ మహనీయుని ఆశయ సాధనకు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి చిత్త శుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జెడ్పీ ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు.

## రామన్నపాలెంలో ఘనంగా శ్రీరాములవారి తీర్థం



**అచ్యుతాపురం, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలంలో రామన్నపాలెం, భోగాపురం గ్రామంలో రామాలయం వద్ద సంక్రాంతి పండగ పురస్కరించుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి రోజు ముగ్గుల పోటీ నిర్వహించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. మంగళవారం ఉదయం నుంచి రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు సాంస్కృతి కార్యక్రమాలు ఆటల పోటీలు, పాటల పోటీలు క్రీడలు నిర్వహించారు. ఈ తీర్థంలో సేవలు, సాముగరిడీలు, చిన్నారుల కోలాటాలు ఏర్పాటు చేశారు. చిన్నారులు ప్రదర్శించిన కోలాటం గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకొంది. చుట్టుపక్కల గ్రామాలనుంచి భక్తులు తరలివ చ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మిరెడ్డి డ్రీమ్స నాయుడు, చోడపల్లి ఎంపిటిసి సభ్యులు లాలం శ్రీను, సచివాలయం కన్వీనర్ నాయుడు బాబు,ధర్మి రెడ్డి శ్రీరాములు, ధర్మిరెడ్డి సుబ్రహ్మణ్యం అదిక భక్తులు పాల్గొన్నారు.

## చినమానాపురంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**గంట్యాడ జనవరి 16,మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్నమానాపురం గ్రామంలో సంక్రాంతి పండగ సంబరాల సందర్భంగా సంక్రాంతి రేపటి యజ్ఞం అనే నాటిక ప్రదర్శించారు.అనేక కారణాల వలన రియల్ ఎస్టేట్ ప్రభావం వలన, గ్రామాల్లో పనులు లేకపోవడం వల్ల, యువత అంతా పట్టణాలకు వలసపోయి గ్రామాలు నిరాదరణకు గురవుతున్న నేపధ్యంలో... ఆ సమస్యలు అధిగమించి పల్లెలు ఏ విధంగా అభివృద్ధి చెందాలో పచ్చగా ఉండాలో అనే సందేశాన్ని వివరించారు. ఈనాటిక ఈనాటిక.... పాశల మహేశ్వరరావు, ఇంగ్లీష్ అసిస్టెంట్,జెడ్పీ హైస్కూల్ రామతీర్థం ఆధ్వ ర్యంలో కడు రమ్యంగా ప్రదర్శించారు.ప్రేక్షకులందరు నాటకాన్ని చక్కగా నాటికను ఆస్వాదించి ఆనందించారు. ఈనా టిక ప్రదర్శించడంలో ఎన్జీవో ప్రతినిధి శ్రీ చల్ల కృష్ణ సర్పంచ్ పాశల శివన్నారాయణ మూర్తి, చల్ల శ్రీనివాసరావు , పాశల సత్యనారాయణ మాష్టర్, పోస్టమాస్టర్ పాశల పైడితల్లి,మిత్రులు బంధువులు మొదలైన వారంతా సహకరించారు.

## అనుమానాస్పద స్థితిలో ఆవులు మృతి

**పరవాడ, జనవరి 16, మేజర్‌న్యూస్:**ఫార్మాసిటీ సమీపంలో గల తాడి గ్రామంలో మంగళవారం ఉదయం 2 ఆవులు మృతి చెందాయి. ఆవులు మృతికి ఫార్మా వ్యర్థ జలాలే కారణం అంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. జెన్ ఫార్మసిటీకి ఆనుకుని ఉన్న తాడి గ్రామంలో గల కాలువల్లో ఫార్మ వ్యర్థ జలాలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ వ్యార్థ జలాలు తాగడం వలన ఆవులు మృతి చెందాయని వీటికి కారణమైన ఫార్మా పరిశ్రమలు, వ్యర్థ జలాలను శుద్ధి చేయాల్సిన రాంకీ యాజమాన్యమే కారణమని అంటూ తాడి గ్రామస్తులు ఆందోళన దిగారు. వెంటనే ఆవులు మృతి పై సమగ్ర విచారణ నిర్వహించి ఆవుల యజమానులను ఆదుకోవాలని, ఫార్మా వ్యర్థ జలాలు బయటకు రాకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ పలువురు ఆందోళన నిర్వహించారు. ఫార్మాసిటీ కి అతి సమీపంలో ఉన్న తాడి గ్రామంలో ఇప్పటికే పూర్తిస్థాయిలో భూగర్భ జలాలు కలుషితం కాగా అక్కడున్న ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ తాడి ప్రజలు పడుతున్న పాట్లు పై కనీస స్పందన లేకుండా వ్యవహరిస్తున్నారు . ఫార్మా వ్యర్థ జలాలుకారణంగా నేడు ఆవులు మృతి చెందాయని ఇదే రీతిన వ్యర్థ జలాల బయటకు వస్తే మనుషుల ప్రాణాలకు గ్యారెంటీ లేదని అంటూ పలువురు ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫార్మా పరిశ్రమల తోనే కాకుండా తాడి గ్రామస్తులకు మరో అతి పెద్ద ముప్పుగా పరిగణించిన ల్యాండ్ ఫిల్ అతి ప్రమాదకరంగా గ్రామానికి మారింది పరిశ్రమలలో నిల్వచేసే చేసేందుకు ల్యాండ్ ఫిల్ ను రాంకీ యాజమాన్యం ఉపయోగిస్తున్నది. దీని వలన కూడా తీవ్రమైన రశాయన వాసనలతో తాడి గ్రామం ప్రజలు వాళ్ళు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తాడి గ్రామంలో ఆవుల మృతికి కారణాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**దేవరాపల్లి, జనవరి 16 మేజర్‌న్యూస్ :** తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ అని మాడుగుల నియోజకవర్గం టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. మండలంలోని తిమిరం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను పరిశీలించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతా సాంబమూర్తి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి బుద్ధుని మార్గం అనుచరనీయం

**-పార్లమెంట్ సభ్యులు బివి సత్యవతి**

అనకాపల్లి, జనవరి 16 మేజర్ న్యూస్: ప్రపంచానికి బుద్ధుని మార్గం అనుచరణీయమని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు బివి సత్యవతి అన్నారు. కనుమ పండగ సందర్భంగా బొజ్జన్న కొండ తీర్థం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ తీర్థంలో పాల్గొని బౌద్ధ క్షేత్రాలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో పర్యాటక అభివృద్ధిలో భాగంగా నిధులు కేటాయింపు చేశారని అన్నారు వీటిలో భాగంగానే తన పార్లమెంట్ నిధులలో 7.3కోట్లు ఖర్చుపెట్టి బొజ్జన్న కొండను తీర్చిదిద్దామని అన్నారు. బొజ్జన్న కొండ వద్ద పూర్తిస్థాయి ధ్యాన మందిరం నిర్మించామని, ఈ ప్రాంత బౌద్ధ ఆనవాళ్ల సంస్కృతి సంప్రదాయాలతో మ్యూజిక్ సిస్టంతో కూడిన లేజర్ షో డాక్యుమెంటరీ రూపంలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా ప్రదర్శించేందుకు కావలసిన నిధులు మంజూరు చేశామని అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా కనుమ రోజు నిర్వహించే తీర్థ మహోత్సవానికి వివిధ జిల్లాల నుంచి పలువురు పర్యాటకులు రాగా వారికి అనే క సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తి శాంతి మార్గంలో వెళ్లాలంటే బౌద్ధుని పంచశీల సూత్రాలతో నేటి యువతకు ఆదర్శం లక్ష్యసాధనకు విద్యార్థులకు మేధావులకు ఎంతగానో ఉన్నత స్థితికి చేరేందుకు మార్గదర్శకంలో ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాట్సప్ డాక్టర్



నంది మహాదేవ బహుద బిచ్చువు, మాటూరు శ్రీనివాసరావు వేణుగోపాల్ గౌతమ్ బొద్దు కళ్యాణ్రామ్ బౌద్ధ సంఘాల నాయకులు బల్లా నాగభూషణం జీవి ఝాన్సీ లక్ష్మీ, నేలపూడి బాలరాజు, గునుపూడి, అరుణబాబు లోకేశ్వరరావు, సిద్ధార్థ ,జానుబాబు తదితరులు పాల్గొన్నారు. బొజ్జన్న కొండ తీర్థం సందర్భంగా సమీప గ్రామాల ప్రజలు పలువురు పర్యాటకులు రాగా వారికి నిర్వాహకులు అనేక సౌకర్యాలు కల్పించారు .ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ సుబ్బరాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# రాజయ్యపేటలో ముగ్గుల పోటీలు



నక్కపల్లి, జనవరి 16 మేజర్న్యూస్:నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో ఎస్ ఎన్.టి యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. 32 మంది మహిళలు పాల్గొన్నారు. మొదటి బహుమతి పిక్కి దేవికు 4000 రూపాయలు ఖరీదు చేసే చీర, 516 రూపాయలు నగదు,రెండవ బహుమతి పిక్కి సునీతకు 2500 రూపాయలు ఖరీదు చీర,3వ బహుమతి యజ్జల రత్నం1500 రూపాయలు ఖరీదు చీరలతోవిజేతలుగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నక్కపల్లి జడ్పీటీస గోసల కాసులమ్మ,నక్కపల్లి తెలుగు యువతఅధ్యక్షులుపిక్కి రాంబాబు, ఎంపీటీసీపిక్కి సత్తియ్య, సొసైటీ ప్రెసిడెంట్పిక్కి కోదండరావు, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులుపిక్కి గంగరాజు,వి.శివ,వాసపల్లి రాము,మైలపల్లి బాపూజీ,చొక్కా గోపి,పిక్కి కాశీమరియు ఎస్.ఎన్. టి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు

**సంక్రాంతి సంబరాలు నిర్వహించిన శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్**

**భోగి మంట, ముగ్గులు పోటీలు నిర్వహణ**



విజయనగరం టౌన్ జనవరి 16(మేజర్ న్యూస్ ):మన సంస్కృతి సాంప్రదాయాలు పెంపొందించెందుకే సంక్రాంతి సంబరాలు వంటి వేడుకలు దోహదపడతాయని శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ గౌరవ పెద్దలు, డిస్ట్రిక్ట్-102 మొదటి గోల్డ్ డోనర్ పిన్నింటి సూర్యనారాయణ అన్నారు.స్థానిక 42వ డివిజన్, అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న ఎస్సీ, బి.సి. కోలనీలో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ (డిస్ట్రిక్ట్-102) ఆధ్వర్యంలో ఆదివారం,సోమవారం వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తాడ్డి ఆదినారాయణ భోగిమంట, ముగ్గులు పోటీలను నిర్వహించారు.ఈ ముగ్గులు పోటీల్లో కోలనీలో ఉన్న సుమారు 50 మంది చిన్నారులు, మహిళలు పాల్గొనగా, మొదటి,ద్వితీయ, తృతీయ విభాగాల్లో గెలుపొందిన మహిళలుకు ప్రోత్సాహిక బహుమతితో పాటు వారికి క్యాష్ రివార్డ్ ను ముఖ్యఅతిథిలుగా హాజరైన డిస్ట్రిక్ట్-102 వాకర్స్ ఉద్యమ కారులు పిన్నింటి సూర్యనారాయణ,క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు చేతులమీదుగా బహుమతులను బహూకరించారుఈ సందర్భంగా ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ మనుషుల యాంత్రిక,సెల్ ఫోన్ జీవితం ఎంతో వేగంగా వెళ్తున్న ఈ కంప్యూటర్ యుగంలో మన సంస్కృతి, సాంప్రదాయాలను ఈ విద్యార్థినీ విద్యార్థులు మరచిపోకుండా పెంపొందించేందుకు ఇలాంటి పండుగులకాలంలో ఇటువంటి ముగ్గుల పోటీలు దోహదపడుతాయని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతీఒక్కరికీ బహుమతులు అందజేశారు. క్లబ్ గౌరవ సలహాదారులు శ్రీ ఆరికతోట తిరుపతి రావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఐ.వి ప్రసాదరావు, మాజీ కోశాధికారి గోవిందరావు,క్లబ్ జాయింట్ సెక్రటరీ వై.నలమహారాజు,క్లబ్ పి.ఆర్.ఓ. ములగ శ్రీనివాసరావు,సీనియర్ సభ్యులు రమేష్ బాబు,ప్రకాశరావు ఎస్సై తదితర సభ్యులు పాల్గొన్నారు

# రాజాధిరాజగా స్వామి దర్శనం



నక్కపల్లి, జనవరి 16 మేజర్న్యూస్:ఉపమాక వెంకటేస్వరస్వామి కనుమ పండుగ సందర్భంగా రాజాధిరాజుగా భక్తులకు దర్శనం ఇచ్చారు .అలంక రణలో స్వామి వారు అద్భుత దర్శనమిస్తున్నారు. ఏడాదికి ఒక రోజు మాత్రమే ఈ అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనమిస్తారు. తలపాగా ధరించి, కాలుపై కాలు వేసుకుని, కత్తి, డాలు ధరించి ఠీవిగా ఉపమాక వెంకన్నను ఆలయ అర్చకులు రాజాధిరాజుగా అలంకరించారు. ఒక్కరోజు మాత్రమే లభించే ఈ అరుదైన అలంకరణలో స్వామి ని దర్శించుకున్న భక్తులు ఎంతగానో పులకించారు.

# అమ్మవారు దర్శనానికి పోటెత్తిన భక్తులు



పాతపట్నం జనవరి 16 మేజర్ న్యూస్: : పాతపట్నంలో వెలసి ఉన్న ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గమ్మ తల్లి ఆలయంలో సంక్రాంతి పండుగలో భాగంగా 3,వ రోజు కనుమ పండుగ మరియు దుర్గమ్మ తల్లికి ఇష్టమైన రోజు మంగవారం కావడంతో అధిక సంఖ్యలో ఆలయానికి ఆంధ్రా,ఒరిస్సా నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.అలానే ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని భక్తులు,ప్రజలు స్వీకరిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# అయోధ్యకు ' వచ్చే నయ్య మా రామయ్య'... పాట

**- జనవరి 19 న విడుదల- నిర్మాత తేడా శ్రీనివాస్**

పెద వాల్తేరు ( విశాఖ తూర్పు) :అయోధ్యలో శ్రీ రామ మందిరం ప్రారంభం పురస్కరించుకొని త్వరలో శ్రీరాముని విగ్రహం ప్రతిష్ఠత పురస్కరించుకొని యూట్యూబ్ స్టార్ అభిషేక్ హీరోగా శ్రీ ఆరవ్ ప్రొడక్షన్ బ్యానర్లో యూ ట్యూబ్ స్టార్ ప్రొడ్యూసర్ తేడా శ్రీనివాస్ నిర్మాతగా ఇటీవలే శ్రీరాముని కవర్ సాంగ్ షూటింగ్ పూర్తిచేసుకుంటున్న సందర్భంగా కవర్ సాంగ్ ఓపెనింగ్ పురస్కరించుకొని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళ వారం పెదవాల్తేరు రామలక్ష్మి అపార్ట్మెంట్ ఎదురుగా అన్నపూర్ణ కాంప్లెక్స్ లో మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ సభ్యులు రామ మందిరం సాంగ్ పోస్టర్ ఓపెనింగ్ చేశారు.ఈ సందర్భంగా హీరోఅభిషేక్ మాట్లాడుతూ, ఐదు నిమిషాల నిడివి గల ఈ యుట్యూబ్ పాట ఆరిలోవ దరి తోట గురువు కృష్ణుని గుడి వద్ద చిత్రీకరణ జరుగుతుంది అన్నారు. ఇందుకుగాను ఆలయ కమిటీ ఎంతగానో సహకారం అందిస్తుంది అన్నారు.హీరో సోదరుని పాత్రధారిభార్గవ్ మాట్లాడుతూ, రాముని పాట చిత్రీకరణ చేస్తున్నాము అన్నారు.అయోధ్య లో రామాలయం ఈనెల 22 న ప్రారంభం నేపథ్యంలోఈనెల 19 న పాట విడుదల చేస్తాము అన్నారు.నిర్మాత తేడా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ పాట తెలుగు, హిందీ భాషల్లో విడుదల అవుతుంది అన్నారు. తన బ్యానర్ మీద గతంలో కొన్ని హిందీ పాటలు తీసాము అని గుర్తు చేశారు. దసరా వంటి కొన్ని పండుగల సందర్భంగా కొన్ని పాటలు తీశాము అని గుర్తు చేశారు. తాముపూర్వ జన్మ సుకృతంగా భావించి శ్రీరాముడు మీద పాట చిత్రీకరణ చేపట్టాము అని తెలిపారు. ఇప్పటికేఆడియో సిద్ధంగా వుంది అన్నారు.శ్రీరాముడు ప్రజలకు ఆదర్శ ప్రాయుడు.అయోధ్యలో రామ మందిరం ప్రారంభం కోసం ప్రజలు ఎదురు చూస్తున్న నేపథ్యంలో ఈ పాట చిత్రీకరణ తాలపెట్టాము అని గుర్తు



చేశారు . రెండు రోజుల పాటు షూటింగ్ జరుగుతుంది అన్నారు. అయోధ్య బయలు దేరిన ఒక యువకుడు మార్గం మధ్యలో ప్రమాదానికి గురవుతాడు,దీంతో అతని తల్లి తల్లడిల్లి పోతుంది. కాగా, ' నీ వద్దకు వద్దామనుకున్న నా కుమారుడిని నీవద్దకే తీసుకు పోతావు అని అనుకోలేదు ' అని మదన పడుతుంది.దీంతో ఆ శ్రీరాముడే సదరు యువకుడిని అయోధ్య ఎలా తీసుకు వెళ్ళారు అన్నది ఈ పాట లో చిత్రీకరించాం అన్నారు. వచ్చే నయ్య మా రామయ్య... టైటిల్ తో ఈ పాట చిత్రీకరణ జరుగుతుంది అన్నారు.హిందీ లో తపెష్ కొన్సల్, తెలుగులో పి.హరి ప్రసాద్ ఈ పాట ఆలపించారు అని పేర్కొన్నారు. ఈ పాటకుప్రశాంత్ ఏ పి ఎస్, సింహాద్రి శ్రీనివాస్ సంగీత దర్శకత్వం వహించారు అని తెలిపారు. తాము విడుదల చేసే ఈ పాట ప్రజలను తప్పకుండా ఆకట్టుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తమ మిత్రుడు మధుకర్ రెడ్డి ప్రోత్సాహం మర్చిపోలేనిది అని ప్రత్యేకంగా ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు

# పాతపట్నం షిర్డీ గిరిపై ఘనంగా సంక్రాంతి సంబరాలు



పాతపట్నం జనవరి 16, మేజర్ న్యూస్ : :మండలంలో షిర్డీ గిరిపై వెలసియున్న సాయిబాబా వారి మందిరంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం సాయంత్రం సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,బాబా వారి భక్తులు పాల్గొని ముగ్గులు వేశారు.దీపాలు వెలిగించి సాయి బాబా వారికి ప్రత్యేక పూజలు చేశారు.

17వ సూర్య
శ్రీకాకుళం

# ఫ్రీ డేటా ఇక లేనట్లే.. త్వరలో 5జీకి ఛార్జీలు




నరసన్నపేట, జనవరి 16, మేజర్‌న్యూస్: 5జీ సేవల కోసం ఎయిర్‌టెల్, జియో త్వరలో రుసుములు వసూలు చేయనున్నాయి. ఈ ఏడాది రెండో అర్ధభాగం నుంచి ఛార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. దేశంలో 5జీ సేవలు ప్రారంభమై ఏడాది పూర్తయ్యింది. ఎయిర్‌టెల్, జియో మాత్రమే ప్రస్తుతానికి అత్యాధునిక సాంకేతికత కూడిన సేవలను అందిస్తున్నాయి. ప్రస్తుతం 5జీ మొబైల్ ఉన్న వారికి 5జీ నెట్‌వర్క్ ఉన్న ప్రాంతాల్లో ఉచితంగానే డేటా సేవలను ఇస్తున్నాయి. పైగా డేటా వినియోగంపై ఎలాంటి పరిమితీ విధించడం లేదు. ఒకవేళ మీరూ ఈ సేవలను వినియోగిస్తున్నట్టయితే.. ఇక కొన్ని రోజులు మాత్రమే! ఉచిత డేటాకు కాలం చెల్లినట్లే!! 5జీ సేవలకు ఈ రెండు టెలికాం సంస్థలూ రుసుములు వసూలు చేయనున్నాయి. ఈ ఏడాది రెండో అర్ధభాగం నుంచి ఛార్జీలు వసూలు చేసే యోచనలో ఉన్నట్లు 'ఎకనమిక్ టైమ్స్' ఓ కథనంలో పేర్కొంది. ప్రస్తుతం ఎయిర్‌టెల్, జియో కంపెనీలు 4జీ ప్రీపెయిడ్ ప్లాన్లపైనే 5జీ సేవలనూ అందిస్తున్నాయి. ఇకపై 4జీ సేవలతో పోలిస్తే 5జీ కోసం 5-10 శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. 5జీ సేవల కోసం చేసిన ఖర్చును రాబట్టుకోవడం కోసం రెండు టెలికాం సంస్థలూ ఇదే విధానాన్ని అనుసరించే అవకాశం ఉందని అనలిస్టులు భావిస్తున్నారు. రెండు టెలికాం సంస్థలు ప్రస్తుత మొబైల్ టారిఫ్ ధరలను సైతం 20 శాతం మేర పెంచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దేశంలో ఎయిర్‌టెల్, జియో తమ 5జీ సేవలను వేగంగా విస్తరిస్తున్నాయి. రెండు సంస్థలకు కలిపి 5జీ వినియోగారుల సంఖ్య 12 కోట్లు దాటింది. ఈ ఏడాది చివరికి నాటికి ఈ సంఖ్య 20 కోట్లు దాటుతుందని అంచనా. మరో ప్రైవేటు టెలికాం సంస్థ వొడాఫోన్ ఇప్పటి వరకు 5జీ సేవలు ప్రారంభించిన దాఖలాల్లేవు. ఇక ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ ఇప్పటికీ 4జీనే పూర్తి స్థాయిలో విస్తరించలేదు. ఇక 5జీ సేవలు ఎప్పటికి అందుబాటులోకి వచ్చేదీ చెప్పడం కష్టం. అయితే, ఎయిర్‌టెల్, జియో 5జీకి ఛార్జీలు వసూలు చేసినా ఇప్పుడున్న డేటా పరిమితికి 30-40 శాతం అధిక డేటాను తమ ప్యాక్స్‌లో అందించే అవకాశం ఉందని అనలిస్టులు చెబుతున్నారు.

## నడగాం గ్రామంలో తుఫాన్ బాధితులకు

### సేవా ఇంటర్నేషనల్ సంస్థ నిత్యవసర సరుకులు పంపిణీ



**నరసన్నపేట, జనవరి 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం నడగాం గ్రామములో గత కొద్ది రోజులు క్రితం సంభవించిన తుఫాను కారణంగా పంట నష్ట పోయిన రైతులకు తమ వంతు సహాయంగా నిలిచిన సేవా ఇంటర్నేషనల్ సంస్థ బాధిత కుటుంబాలకు 11రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను అందించటం జరిగింది. ఈ కార్యక్రమములో ఆ గ్రామ యువకులు గొట్ట.ధర్మారావు, రుక్కూ. శ్రీరామమూర్తి,గొట్ట.గోవింద్, లుకులాపు.రంజిత్, యోగాహరి మరియు గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నడగాం గ్రామంలో సంక్రాంతి సంబరాలు



**నరసన్నపేట, జనవరి 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం నడగాం గ్రామంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు ఈ ఏడాది కూడా సంక్రాంతి సంబరాలును అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు నడగాం సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రవికుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి లుకలాపు ప్రసన్నకుమార్ యువతతో మాట్లాడుతూ యువతకు దిశా నిర్దేశం చేశారు. యువత లక్ష్యంతో చదవాలని తద్వారా తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని తెలిపారు. అదేవిధంగా విశ్రాంత ఐటిఐ ప్రిన్సిపల్ రాడ కైలాసరావు, ఎఫ్ఎసి జలుమూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ దొంపాక వేణుగోపాల్ మాట్లాడుతూ యువత పాటించవలసిన ఆహారపు అలవాట్లు, దయ నందిని జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చేయవలసిన కార్యక్రమాలను గూర్చి తెలియజేశారు. ఆర్మీ అధికారి దొంపాక విశ్వేశ్వరరావు, ప్రైవేట్ ఇంజనీరు దొంపాక రాంబాబు, ఉపాధ్యాయులు దొంపాక రమణమూర్తి మాట్లాడుతూ యువత మద్యపానము ధూమపానం వంటి దుర్వేషణలకు దూరంగా ఉండాలని సూచించారు.నడగాంలో విద్యా వైద్య క్రీడలు అనేక రంగాలలో ప్రాధాన్యతను సంతరించుకున్న విద్యార్థులకు సర్పంచ్ ప్రతినిధి లోకలాపు రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రతి ఏటా యువతను ప్రోత్సహించే విధంగా సంక్రాంతి సంబరాలను జరుపుకుంటున్న నడగాం గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇది చాలా గ్రామాలకు ఆదర్శప్రాయమని, ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు జరగాలని కొనియాడారు.

## సుదర్శన చక్రం పై నెలవంక

**నరసన్నపేట, జనవరి 16, మేజర్‌న్యూస్:** మకర సంక్రాంతి సందర్భంగా సోమవారం సాయంత్రం నరసన్నపేట శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం పైన ఉన్న సుదర్శనం చక్రం పై ఆకాశం చెంత నెలవంక చంద్రుని కమనీయ దర్శనం భక్తులను చూడచక్కగా ఆకర్షించింది.

# అన్ని దానాల్లోను అన్నదానం గొప్పది

### - 272 వ రోజు అన్నా క్యాంటీన్
### -సంక్రాంతి, కనుమ పండుగలోనూ కొనసాగింపు

**శ్రీకాకుళం, జనవరి 16, మేజర్‌న్యూస్:** అన్ని దానాల్లోనూ అన్నదానం గొప్పదని, అన్నార్తుల కోసమే అన్నాక్యాంటీను సంక్రాంతి కనుమ పండుగలోనూ కూడ ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ మంగళవారం 272వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్ లో 272వ, రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పల్చోట పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన



నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 480 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీస. వెంకటరమణమూర్తి , టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శంకర్, మోహన్,ఆనంద్,కిషోర్,ముత్యలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో అవినీతి నిరోధానికి ప్రభుత్వం సంసిద్ధం

**నరసన్నపేట, జనవరి 16, మేజర్‌న్యూస్:** ఏసీబీ ఆధ్వర్యంలో పనిచేసే అవినీతి నిరోధక టోల్ ఫ్రీ 14400 ఈ నెంబర్ కి ఫోన్ చేస్తే 5000/- రూ నుంచి 10000/-రూ ఇవ్వనున్నారు.దీని ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల అవినీతిపై ఫిర్యాదులకు మరింత వీలు కలుగుతుంది.ఎక్కడైనా, ఎవరైనా, కలెక్టరేట్ కార్యాలయం అయినా, ఆర్డీఓ కార్యాలయం అయినా, విద్యుత్ శాఖ కార్యాలయం అయినా, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు అయినా, మండల కార్యాలయం అయినా, తహసీల్దార్ అయినా, పోలీస్‌స్టేషన్ అయినా, వాలంటీర్, సచివాలయం, ప్రభుత్వ హాస్పిటల్స్ మరియు 108, 104 సర్వీసులు అయినా..ఎవరైనా ఎక్కడైనా కూడా లంచం అడిగితే..14400కి ఫోన్ చేసి మీ యొక్క ఆర్జి లేఖ ఆ అధికారి పేరుతో ఫిర్యాదు చేయాలని పిలుపు నిచ్చారు.పాస్ బుక్, కుటుంబ సభ్యులతో కూడిన సర్టిఫికేట్, జనన - మరణ ధ్రువీకరణ పత్రం, కులము, ఆదాయము, ఇలా అనేక సర్వీసులు సంబంధిం చిన నెంబర్స్ తో ఫిర్యాదులు చెయ్యాలని కోరారు.ఎవరైనా చేయాల్సింది ఒక్కటేనని అదే ఆర్జి నెంబర్, లేఖ సంబంధించిన కార్యాల యంలోని సిబ్బంది వివరాల తో ఫోన్ చెయ్యండి...గిఫ్ట్ పట్టండి.



సూర్య
విజయనగరం

# డి యస్సి నోటిఫికేషన్ తక్షణం విడుదల చేయాలి: ఎపిటిఎఫ్




**బొబ్బిలి, జనవరి 16, మేజర్‌న్యూస్:** డియస్సి ప్రకటన తక్షణమే విడుదల చేసి రాష్ట్రంలో వివిధ యాజమాన్యాలతో ఉన్న సుమారు 24 వేల ఉపాధ్యాయ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని ఎపిటిఎఫ్ నాయకులు జె సి రాజు, బంకురు జోగినాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక ఎన్జీఓహోమ్ నందు కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని ప్రభుత్వం ఏర్పడి 5 సంవత్సరాలు గడుస్తున్నా నేటికి ఉపాధ్యాయులు నియామక ప్రకటన చేయకపోవడం అన్యాయం అన్నారు. ఎపి మోడల్ పాఠశాలలు, కాలేజీల్లో పనిచేస్తున్న సిబ్బందిని విద్యాశాఖాలో విలీనం చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తింప చేసే అన్ని సౌకర్యాలు , కారుణ్య నియామకాలు వర్తింపచేయాలన్నారు. సెంట్రల్ మెమో 57 డియస్సి 2003 ఉపాధ్యాయులకు వర్తింపచేసి వారికి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలన్నారు. జోగినాయుడు మాట్లాడుతూ డి ఏ, పీఆర్సీ సిపిఎస్, ఎపిజిఎల్ సి ,సరెండర్ లీవ్, బకాయిలు, పిఎఫ్ బకాయిలు తక్షణమే చెలించాలని డిమాండ్ చేశారు. బోధనకు దూరం చేస్తున్న యాప్ ల భారాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిహెచ్.జె ప్రవీణ్, భక్త దర్శనం,శ్రీనివాసరావు, ఎల్లయ్య, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**రామభద్రపురం, జనవరి 12, మేజర్‌న్యూస్:** రామభద్రపురం 2002-2003 విద్యా సంవత్సరంలో చదువుకున్న వివిధ రంగాలలో వివిధ నగరాల్లో స్థిరపడిన 100 మందికిపైగా పూర్వ విద్యార్థులంతా 20 సంవత్సరాల అనంతరం ఈరోజు ఆత్మీయంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా పాఠశాలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని చదివిన పాఠశాలను,కన్న ఊరిని మరిచిపోరాదనీ పూర్వ విద్యార్థు లందరూ ఒకరినొకరు పాలకరించుకొని యోగక్షేమాలను తెలుసుకొని ఆనందం గా గడిపి ఆనాటి చదువు నేర్పిన గురువులను స్మరించుకొని ఒకరికొకరు ఎప్పు డూ సహాయంగా ఉండాలని అవసరం ఉన్నవారిని పాఠశాలకు అవసరమైన వసతుల కల్పనకు సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలనీ తీర్మానం చేసుకున్నారు.

# మేలుకొలుపు బృందం వస్త్రాలు పంపిణీ



**రామభద్రపురం, జనవరి 12, మేజర్‌న్యూస్:** అంకితోటి మేలుకొలుపు బృందం ఆధ్వర్యాన పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ సంద ర్భంగా ప్రతీయేటా మేలుకొలుపు బృందం వస్త్రాలు పంపిణీ చేయడం సాంప్ర దాయం. ఈ బృందం ధనుర్మాస ప్రారంభం నుంచి బోగీ పండుగ రోజు వరకు ప్రతీ రోజు తెల్లవారు ఝాము నుంచే హరినామ సంకీర్తనలు ఆలపిస్తూ బాజా బజంత్రీలుతో ప్రజలను మేలుకొలుపుతూ వారు ఇచ్చిన కానుకలు స్వీకరించి వాటినిఅప్పట్లో పెంకి తవిటియ్య దాసు, రంగదాసు వంటి ప్రముఖ భాగవతారులు ఈ ఆనవాయి తీని ప్రారం భించగా ఇప్పటికీ వారి శిష్య బృందం దీనిని కొనసాగించి ఇలా సుమారు వెయ్యి మందికి వస్త్ర దానం తో పాటి అన్న వితరణ చేసి మన్ననలు పొందుతున్నారు. అలాగే గ్రామ ప్రజలు కూడా వీరు చేస్తున్న కృషికు శక్తి మేర వితరణలు అందజేసి ప్రోత్సహించి గ్రామాన్ని ఆదర్శ వంతంగా సహకరిస్తున్నారు.

# ఘనంగా కనుమ పండుగ



**బొబ్బిలి, జనవరి 16, మేజర్‌న్యూస్:**గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సాంప్రదాయ బద్ధంగా కనుమ పండుగ ను అత్యంత వైభవంగా ప్రజలు మంగళవారం నిర్వహించుకున్నారు.ఈ మేరకు బొబ్బిలి మండలం కొత్తపెంట, యం.బూర్జవలస తదితర గ్రామాల్లో సంక్రాంతి సంబరాలలో భాగంగా కనుమ పండుగను పురష్కరించుకొని, సమరసతసేవాఫౌండేషన్ హిందూధర్మప్రచారసంస్థ గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు సకలదేవీదేవతానిలయం గోమాత,గావోఃవిశ్వస్యమాతరం అనే నినాదంతో ఈకార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ గేదెలజనార్ధన రావు, సహకన్వీనర్ సిరికిఆదినారాయణ, గ్రామకన్వీనర్లు గొర్లిలక్ష్మణ, మరడ స్వామినాయుడు కోలావాసు, ధర్మప్రచారకులు ధూపంవాసు మరియు మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

# మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

## - పూర్వ విద్యార్థుల కలయిక లో మాట్లాడుతున్న డాక్టర్ ఫాదర్ ప్రతాప్

**బొబ్బిలి, జనవరి 16, మేజర్‌న్యూస్:** మంచి సమాజ నిర్మాణానికి పూర్వ విద్యార్థులంతా కృషి చేయాలని ఆర్ సి ఎం పాటశాల పూర్వ హెచ్ ఎం..డాక్టర్ ఫాదర్ ప్రతాప్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక పాటశాల లో 2002-03 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ క్రమశిక్షణ తో బాగా చదువుకుని మంచి స్థానాల్లో స్థిరపడ్డ విద్యార్థులు సహచరులను ఆదుకోవాలన్నారు. ఆహార్యం లో జాగ్రత్త పాటించి వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణ తో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి కమిటీ కన్వీనర్ నాగిరెడ్డి రాంబాబు, కో కన్వీనర్ అప్పికొండ్ కిషోర్, కె.బాబూరావు,జే .నారాయణ మూర్తి, ఉపాధ్యాయులు



కే.రాములు, పి.శ్రీనివాస రావు, అర్.రాజమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సంక్రాంతి పండగ సంబరాలు



**తెర్లాం, జనవరి 16, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో అలరించిన సంక్రాంతి పండగ సంబరాలు సోమవారం మిన్నంటాయి. గ్రామ గ్రామాన రంగవల్లిక పోటీలు ఎడ్ల బండ్లు బలప్రదర్శన లు తోటల్లో ఆబాల గోపా ల సైతం పలు రకాల ఆటపాటలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాముల వలస గ్రామంలో జన విజ్ఞాన వికాస వేదిక నిర్వహించు చిన్నారులు తో జరిపించిన సైన్స్ ప్రయోగాలు డ్యాన్సులు అందర్నీ ఆకట్టుకున్నా యి. ముఖ్యంగా చిన్నారులు తమ మేథా శక్తి వెలికి తీయడానికి సహకరించి ఏర్పాటు చేసిన జన విజ్ఞాన వికాస వేదిక కన్వీనర్ చప్ప నాగేశ్వర రావు కృషి అభినరించదగినదే. సుమారు ఎనిమిది ఏళ్లుగా ఏర్పాటు చేసిన జన విజ్ఞాన వికాస వేదిక ను అంచెలంచుల గా ముందుకు తీసకురావడానికి ఎంతో కృషి చేస్తున్న అతనిని గ్రామ పెద్దలు అభినందించారు. గత ఏడాది పదో తరగతి లో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి నగదు బహుమతులతో పాటు ధృవ పత్ర లను అందించి ప్రోత్సహించారు. ప్రధమ బహుమతి అమరపు శివ కు 1500 అమరపు స్రవం తికి 1000 అమరపు జస్వంత్ కు 500రూపాయలు నగదును. సర్పంచ్ ప్రతిని ధి చప్ప ఈశ్వర రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామ యువత సమిష్టి కృషి ఫలిత గా జన విజ్ఞాన వికాస వేదిక కార్య క్రమాలు విజయవంతం చేసేందుకు కన్వీనర్ చప్ప నాగేశ్వరరావు వారికి కృతగ్జతలు అందజేశారు.

# భారీ వాహనాలతో పెను ప్రమాదాలకు ఆస్కారం

## - ట్రాఫిక్ పద్మవ్యూహంలో కొత్తూరు ప్రాంత ప్రజానీకం
## - ఒక్క హెూమ్ గార్డ్ తో ట్రాఫిక్ నియంత్రణ జరిగేనా?

**కొత్తూరు, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు నాలుగు రోడ్ల జంక్షన్ ట్రాఫిక్ తో ప్రజలు నానా ఇబ్బందులు పడు తున్నారు. విశాఖ తదితర ప్రాంతాల నుండి ఛత్తీస్ గడ్,ఒడిశా తదితర రాష్ట్రలకు వెళ్లే అతి పెద్ద భారీ వాహనాలు కొత్తూరు మీదుగా వెళ్లడం వలన నిత్యం ట్రాఫిక్ తో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు రోడ్ల జంక్షన్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఒక హెూమ్ గార్డ్ కు నియమించడం వల్ల అరకొర గా నియంత్రణ జరుగుతోందన్న విమర్శలు విన్పిస్తున్నాయి.ఈ భారీ వాహనాలు పార్వతీపురం మీదుగా ఒడిశా తదితర రాష్ట్రలకు వెళ్ళేవి. గత రెండు నెలలు నుండి ఈ భారీ వాహనాలు రాకపోకలు పార్వతీపురం నుండి మళ్ళించి పాలకొండ, కొత్తూరు మీదుగా ఒడిశా తదితర ప్రాంతాలకు రాకపోకలను మళ్ళించారు. వీటివలన ఇరుకు రోడ్లు పై ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకొనే వారు లేరన్న విమర్శలు విన్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా నాలుగు రోడ్ల జంక్షన్ లో రోడ్లకిరువైపుల పండ్లు, మరియు చిరువ్యాపారులు ఆక్రమించుకొని వ్యాపారులు కొనసాగించడం వల్ల ట్రాఫిక్ కు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ లో చాలా భాగం పండ్ల వ్యాపారులు ఆక్రమించు కొన్న ఆక్రమణలు తొలగించేందుకు ఆర్టీసీ అధికారులు



ఎటువంటి చర్యలు చేపట్టక పోవడం తో బస్ డ్రైవర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఆర్టీసీ కాంప్లెక్స్ కు ఇరువైపుల సగం వరకు అక్రమణలకు గురైంది.పాలకొండ నుండి బత్తిలి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు అక్రమణలకు గురికావడం తో అతి పెద్ద భారీ వాహనాలు మలుపు తిప్పలేక ఆర్టీసీ కాంప్లెక్స్ వెళ్లడం తో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ ను నియత్రించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

# పైల శివతేజ 10 వ వర్ధంతి కార్యక్రమం సేవా కార్యక్రమాల మధ్య జరిగింది

**విశాఖపట్నం,జనవరి 16 మేజర్‌న్యూస్:** పైల శివతేజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నార్తులకు అల్పాహార పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం రైల్వే న్యూ కాలనీలో గల షిరిడి సాయిబాబా ఆలయం నుండి రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న అన్నార్తులకు అల్పాహార పంపిణీ ఫౌండేషన్ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైల దివాకర్ మాట్లాడుతూ తన ఏకైక సంతానం ప్రమాదవశాత్తు మరణించి నేటికి పది సంవత్సరాలు అయిందని,





అయితే ఇప్పటికీ తమ హృదయాలలో నిలిచిపోయి ఉన్నారని, ఆయన జ్ఞాపకార్థం ప్రతి ఏటా వర్ధంతి, జయంతి కార్యక్రమాలు చేస్తూ పలు సేవా కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు అన్నదానం వస్త్రదానాలతో పాటు పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే పలు దేవాలయాల్లో జరిగే కార్యక్రమాలకు భాగస్వామ్యం అవుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సత్య మహారాణా చిరంజీవి పాల్గొన్నారు.





## పీసీసీ అధ్యక్షురాలుగా,వైయస్ షర్మిలని నియమించడం శుభ పరిణామం!

**ఆనందపురంజనవరి 16 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తాడి మనోహర్ కుమార్‌కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలుగా వైయ స్ షర్మిలను నియమించడం కాంగ్రెస్ పార్టీకి చాలా శుభ పరిణామం అని మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాడి మనోహర్ తెలిపారు. మంగళ ˇవారం ఆనందపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన



మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవంఆంధ్రప్రదేశ్ లోషర్మిల తోనే సాధ్యమని , మరలా రాష్ట్రంలో పెద్దలను సీనియర్లను ఒకే తాటిపైకి తీసుకొని వచ్చి పార్టీని సమర్థవంతంగా అధికారంలోకి తీసుకొచ్చే సత్తా ఆమెకు,మాత్రంమె ఉందని, తెలుపుతూ షర్మిలకు పిసిసి అధ్యక్షురాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నియమితులైనందుకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి తాడి మనోహర్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో అనంత పద్మనాభస్వామి గిరి ప్రదక్షిణ

### అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

**పద్మనాభం, జనవరి16,మేజర్‌న్యూస్:** గోస్తనీ నది తీరంలో పద్మనాభం పుణ్యక్షేత్రంలో అత్యంత ఎత్తైన కొండపై వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమంను మంగళవారం భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఎంపీపీ రాంబాబు చొరవతో ఎన్నడూ లేనివిధంగా ఈగిరి ప్రదర్శన ఘనంగా జరిగింది. అయితే ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగలో మూడవ రోజు కనుమ పండుగ సందర్భంగా స్వామివారి గిరి ప్రదర్శన నిర్వహించడ పూర్వం నుండి వస్తున్న ఆనవాయితి. ఈ సందర్భంగా అనంతుని గిరి దిగువబాగంన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయం నుండి శ్రీదేవి భూదేవి సమేతుడైన అనంత పద్మనాభస్వామిని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో వేంచేయించి పద్మనాభ గ్రామం రాజ్ వీదిగుండా ఇసుకలపాలెం, అర్చకునిపాలెం పద్మనాభం జంక్షను మీదుగా అనంతుని గిరి ప్రదక్షిణ చేసారు. ఈ కార్యక్రమంలో



స్వామివారికి, అమ్మవార్లకు పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు,సర్పంచ్ తాలాడ పాప, నాయకులు పద్మనాభం, నగేషకుమార్,ఎర్రినాయుడు, పైడిరాజు, సుమంతనాయుడు పాల్గొన్నారు

## అంగన్వాడీలు ధర్నా



ఆనందపురం జనవరి16మేజర్ న్యూస్ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలనీసమ్మెలో భాగంగా ఆనందపురం కూడలి వద్దధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్నిఅంగన్వాడి జిల్లా కార్యదర్శి మనీ, మధురవాడ సిఐటియు నాయకులు అప్పలరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కిరణ్ పాల్గొని సంఘీభావం తెలియజేసారుఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతోప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారుఈ కార్యక్రమంలో సిఐటియు భీమిలి జోన్ సెక్రటర్ రవ్వ నర్సింగరావు, అంగన్వాడి నాయకులు ఎస్ లక్ష్మి , సత్యవతి, రామలక్ష్మి,కోమలితదితరులు పాల్గొన్నారు.

## మద్దిగ్రామ కబడ్డీ పోటీలలో ప్రధమ స్థానంలో నిలిచిన విడదాసురపేట జట్టు



**పద్మనాభం,జనవరి16,మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో మద్దిగ్రామంలో పైడితల్లిమ్మ గుడి వద్ద ఎంపీపీ కె.రాంబాబు, సర్పంచ్ బి.సన్యాసమ్మ సౌజన్యంతో గత రెండు రోజుల నుండి నిర్వహించిన కబడ్డీపోటీలు మంగళవారంతో ముగిసాయి. ఈ జిల్లా స్థాయి పోటీలలో ప్రధమ స్థానంలో నిలిచిన భీమిలి మండలం విడదాసురపేట జట్టుకు ఏడువేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విజయనగరం జిల్లా జామి మండలం ,వెన్నుపాడు గ్రామ జట్టుకు నాలుగు వేలు, తృతీయ స్థానంలో నిలిచిన ఏనుగులపాలెం జట్టుకు రెండువేలును ఎంపీపీ రాంబాబు, యూత్ అధ్యక్షుడు సత్య సత్యనారాయణలు అందజేసారు. ఈ పోటీలలో రెండు జిల్లాల నుండి నలబై జట్లు పాల్గొన్నాయి. న్యాయ నిర్ణేతులుగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ కి చెందిన ఇద్దరిని నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ఇరవై వేలు విరాళంగా ఇచ్చిన అచ్చుంనాయుడు

**పద్మనాభం,జనవరి16,మేజర్‌న్యూస్:** పద్మనాభ మండల కాంప్లెక్స్ వెనుక బాగంన వేంచేసియున్న వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి కృష్ణాపురం గ్రామానికి చెందిన సుంకర అచ్చుంనాయుడు దంపతులు మంగళవారం ఇరవై వేలు చెక్కును ఆలయ కమిటీ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా అచ్చుంనాయుడు దంపతులు అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసారు. అనంతరం అచ్చుంనాయుడును ఆలయ కమిటీ సభ్యులు నానాజీశ్రీను, సుందరరావు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే అనంత పద్మనాభస్వామి ఉత్సవాలకీ కూడా అచ్చుంనాయుడు సహాయం అందజేసారు.



## శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా పీఠంలో మకరజ్యోతి దర్శనం

**పద్మనాభం,జనవరి16,మేజర్ న్యూస్ :** మండలంలో మద్దిగ్రామలో ఉన్న శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప సేవా పీఠంలో సోమవారం పీఠం ప్రతినిధులు అయ్యప్ప స్వామి మకరజ్యోతి దర్శనం కల్పించారు. ముందుగా పీఠంలో అయ్యప్పస్వామికి అర్చకులు సామవేదం బదిరకావాసు మంత్రాల మధ్య పీఠం అధ్యక్షుడు, ఎంపీపీ కె.రాంబాబు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి భక్తులు విశేష పూజలు చేసారు. అనంతరం పీఠం పైబాగంన అయ్యప్పస్వామి మకర జ్యోతి దర్శనం కల్పించారు. ఈ జ్యోతిని గ్రామ ప్రజలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, పాల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు కనకల ప్రకాష, నాయకులు పాల్గొన్నారు.

## జీకే వీధి మండల పరిశీలకుడుగా చిటిమిరెడ్డి

**దేవరాపల్లి, జనవరి 16,మేజర్‌న్యూస్ :** ఈ నెల 20వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో జరిగే తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది 'రా కదిలి రా' అను భారీ పార్టీ సమావేశానికి రాష్ట్ర పార్టీ నుంచి, మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ కు పాడేరు పరిధిలో గల జీకే వీధి మండల పరిశీలకుడిగా నియమితులయ్యారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ అధిష్టానం నియమించినట్లు సూర్యనారాయణ ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ అప్పగించిన పని తప్పకుండా నెరవేరుస్తానని, పార్టీకి ఎప్పుడు కట్టుబడి ఉంటానని సూర్యనారాయణ ఈ సందర్భంగా అన్నారు. తనకు ఈ బాధ్యతలో అప్పగించిన అధిష్టానానికి చిటిమరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.